క్లుప్తంగా

సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరం

భూదాన్‌పోచంపల్లి : సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరమని జిల్లా ఏడీ పీహెచ్‌ఓ మనోహర్ అన్నారు. బుధవారం మండలంలోని పిలాయిపల్లి, శివారెడ్డిగూడెం, జలాల్‌పురం, ముక్తాపూర్ ఆయుష్మాన్ ఆరోగ్యకేంద్రాలను సందర్శించారు. అక్కడ రోగులకు అందుతున్న వైద్యసేవలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో చేపడుతున్న పారిశుద్ధ్య కార్యక్రమాలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారిణి శ్రీవాణి, సీహెచ్‌ఓ పోతారెడ్డి, ఆయుష్మాన్ కేంద్రాల వైద్యాధికారులు, ఫార్మాసిస్ట్, ఏఎన్‌ఎంలు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన సింహ గర్జనను జయప్రదం చేయాలి

భువనగిరిటౌన్ : ఈ నెల 9న హైదరాబాద్ ఇందిరా పార్కులో నిర్వహించనున్న గిరిజన సింహ గర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని సేవాలాల్ సేన జిల్లా కన్వీనర్ దరావత్ నర్సింహ నాయక్ అన్నారు . బుధవారం పట్టణ కేంద్రంలో సేవాలాల్ సేన పదవ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం గిరిజన సింహ గర్జన కరపత్రాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ నరసింహ నాయక్, బంజారా నాయకులు చంద్రభాను నాయక్, బాలు నాయక్, విజయ్ నాయక్, తిరుపతి నాయక్, జితేందర్ నాయక్, శ్రీకాంత్ నాయక్, దేవా నాయక్, శ్రీను నాయక్ పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

భువనగిరి క్రైమ్ : మండలంలోని రాయగిరిలో బుధవారం డీసీపీ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో సరైన ధ్రువపత్రాలు లేని 20 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటోను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏసీపీ రవికిరణ్ రెడ్డి, సీఐ ప్రభాకర్ రెడ్డి, రూరల్ ఎస్సై ఎస్.సంతోష్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

సమాచారం ఇవ్వాలి

భువనగిరి : భారీ గణపతి విగ్రహాలను తీసుకొచ్చే నిర్వాహకులు ముందుగా విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వాలని విద్యుత్ ఏఈ సాయికృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. భారీ వినాయక విగ్రహాలను తీసుకొచ్చే వారు విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం ఇస్తే విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గణేష్ ఉత్సవాల నిర్వాహకుల విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

ఆకట్టుకున్న మాక్ అసెంబ్లీ

భువనగిరి రూరల్ : మండలంలోని వడాయిగూడెం ప్రెసిడెన్సీ స్కూల్‌లో బుధవారం నిర్వహించిన మాక్ అసెంబ్లీ ఆకట్టుకుంది. మాక్ అసెంబ్లీలో విద్యార్థులు పలు సమస్యలపై చర్చించారు. కార్యక్రమంలో స్కూల్ చైర్‌పర్సన్ తీగల జయలక్ష్మి, ప్రధానోపాధ్యాయులు చిన్న బత్తిని జోసెఫ్ పాల్గొన్నారు.

పార్క్ చేసిన బైక్ చోరీ

భువనగిరి క్రైమ్ : పట్టణంలోని ఏరియా ఆస్పత్రిలో పార్క్ చేసిన బైక్ చోరీకి గురైన సంఘటన బుధవారం జరిగింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. ఏరియా ఆస్పత్రిలో 102 అంబులెన్స్ డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎండీ సమీర్ తన బైక్‌ను దవాఖాన ఆవరణలో పార్క్ చేశాడు. డ్యూటీ ముగించుకుని వచ్చి చూసే సరికి బైక్ కన్పించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

నేడు ఇంటర్ స్పాట్ అడ్మిషన్లకు కౌన్సెలింగ్

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో బైపీసీ గ్రూపులో అడ్మిషన్ల కోసం గురువారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కళాశాలలో స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ శారద బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

6న రాజాపేటలో..

రాజాపేట : మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరం ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి ఈ నెల 6న స్పాట్ అడ్మిషన్లు స్వీకరించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీపీసీలో 10, ఎంపీసీలో 9 ఖాళీలు ఉన్నాయన్నారు. వివరాల కోసం 9440147085 సంప్రదించాలని తెలిపారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ బాధితుడికి అప్పగింత

భువనగిరి క్రైమ్ : పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను సీఈఐఆర్ టెక్నాలజీ ద్వారా గుర్తించి బాధితుడికి భువనగిరి రూరల్ పోలీసులు బుధవారం ఫోన్‌ను అప్పగించారు. వివరాల ప్రకారం.. బీబీనగర్ మండలం రావిపహాడ్ తండాకు చెందిన బానోతు శ్రీనివాస్ రావిపహాడ్ నుంచి భువనగిరికి వస్తుండగా అనాజిపురం గ్రామంలో ఫోన్ పొగొట్టుకున్నాడు. పోలీసులకు ఫిర్యాదు చేయగా మొబైల్ ఆచూకిని కనిపెట్టి బాధితుడికి అప్పగించినట్లు ఎస్సై సంతోష్ కుమార్ తెలిపారు.

బెల్టుషాపు నిర్వాహకుల బైండోవర్

చౌటుప్పల్ : అక్రమంగా మద్యం విక్రయిస్తున్న పలు బెల్టుషాపుల నిర్వాహకులను బుధవారం తహసీల్దార్ వద్ద బైండోవర్ చేసినట్లు సీఐ మన్మథకుమార్ తెలిపారు. తంగడపల్లి గ్రామానికి చెందిన చీకూరి రావేరి, చౌటుప్పల్‌కు చెందిన వంకాయలపాటి రామకృష్ణ, అంకిరెడ్డిగూడెం గ్రా మానికి చెందిన వల్లందాసు వెంకటేశ్‌లను తహసీల్దార్ హరికృష్ణ ఎదుట బైండోవర్ చేసినట్లు తెలిపారు.

ముమ్మరంగా అండర్‌పాస్ పనులు

- వంగపల్లి-మోటకొండూర్ మధ్య రూ. 15 కోట్లతో చేపట్టిన అండర్‌పాస్ నిర్మాణ పనులు
- ఇప్పటికే సర్వీస్ రోడ్లు పూర్తి
- తీరనున్న ప్రయాణికుల ఇబ్బందులు
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు


వరంగల్-హైదరాబాద్ జాతీయ రహదారి నుంచి నిర్మించిన సర్వీస్ రోడ్డు


వంగపల్లి వద్ద పూర్తయిన సర్వీస్ రోడ్డు

యాదగిరిగుట్ట రూరల్: హైదరాబాద్-వరంగల్ ప్రధాన జాతీయ రహదారిపై యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామం వద్ద మోటకొండూర్‌కు వెళ్లే మార్గంలో రూ.15 కోట్లు నిధులతో చేపట్టిన అండర్ పాస్ నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఈ నిధులతో సర్వీస్ రోడ్లుతో పాటు, బ్రిడ్జి నిర్మాణ పనులను చేపట్టారు. ఇప్పటికే సర్వీస్ రోడ్లు పూర్తి చేయగా.. బ్రిడ్జి పనులను కూడా త్వరలోనే పూర్తి చేస్తామని సంబంధిత అధికారులు చెబుతున్నారు.

తీరనున్న ఇబ్బందులు

వంగపల్లి-మోటకొండూర్ అండర్ పాస్ నిర్మాణ పనులు పూర్తయితే మోటకొండూర్ మండల కేంద్రంతో పాటుగా యాదగిరిగుట్ట మండలంలోని మహబూబ్‌పేట, మల్లిగూడెం, చొల్లేరు గ్రామాల ప్రయాణికులకు ఇబ్బందులు తొలగనున్నాయి. జిల్లా కేంద్రమైన భువనగిరికి, మండల కేంద్రమైన యాదగిరిగుట్టకు వివిధ పనుల నిమిత్తం ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులు, విద్యార్థులు ఉన్నత చదువుల కోసం ప్రతి రోజు మార్గంలో రాకపోకలు సాగిస్తారు. హైదరాబాద్ -వరంగల్ ప్రధాన జాతీయ రహదారిని దాటాలంటే అనేక అవస్థలు పడేవారు. ఇప్పటివరకు ఈ క్రాస్ రోడ్డు వద్ద 200 పైగా ప్రమాదాలు. 8 మంది మృత్యువాత పడ్డారు. దీంతో అక్కడ రాకపోకలు సాగించే ప్రయాణికులు భయభ్రాంతులకు గురయ్యేవారు. ఈ అండర్‌పాస్ బ్రిడ్జి పూర్తయితే సాఫీగా ప్రయాణాలు చేయవచ్చని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

భయం పోయింది



వంగపల్లి గ్రామం వద్ద అండర్ పాస్ బ్రిడ్జి ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉంది. ప్రతి రోజు వంగపల్లి హైవేను దాటాలంటే ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకుని రాకపోకలు సాగిస్తున్నాం. ఇప్పుడు అండర్‌పాస్ ఏర్పాటు చేస్తుండడంతో ప్రమాదాల భయం పోయింది. ఇప్పటికే సర్వీస్ రోడ్డు కూడా పూర్తియ్యాయి. అండర్‌పాస్‌ను కూడా త్వరలో పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నాం.

– కసావు సిద్దులు, ప్రయాణికుడు

సంతోషంగా ఉంది



వంగపల్లి గ్రామం నుంచి మోటకొండూర్ మండలానికి వెళ్లే ప్రధాన రహదారిలో అండర్ పాస్ ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉంది. మోటకొండూర్ మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి రావాలంటే హైవే రోడ్డును దాటాల్సి ఉంటుంది. హైవే దాటడానికి ఇబ్బంది పడేవాళ్లం. ఎప్పుడు ఏదో ఒక ప్రమాదం చోటు చేసుకుంటుంది. అండర్ పాస్ బ్రిడ్జి అందుబాటులోకి వస్తే అన్ని సమస్యలు తీరనున్నాయి.

– వంగాల సాయిక్రిష్ణ, మోటకొండూర్, డ్రైవర్

ఆదర్శ దంపతులు


విద్యా బోధన చేస్తున్న జ్యోతి

మోత్కూరు : మోత్కూరు పట్టణంలోని అంగడిబజార్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి ప్రధానోపాధ్యాయుడు రాజిడి రవీందర్‌రెడ్డి కృషి చేస్తుండగా.. ఆయన సతీమణి రాజిడి జ్యోతి అదే పాఠశాలలో స్వచ్ఛందంగా విద్యా వలంటీర్‌గా పనిచేస్తూ మన్ననలు పొందుతున్నారు. విద్యార్థుల సంఖ్య పెంచుకుంటూనే దాతల సహకారంతో పాఠశాలను అభివృద్ధి చేస్తున్నారు. రవీందర్ రెడ్డి కృషితో పాఠశాల పూర్వ విద్యార్థి, రిటైర్డ్ లెక్చరర్ వేముల లక్ష్మీనర్సయ్య రూ.2 లక్షలతో వాటర్ ఫిల్టర్, మైక్ సెట్, ఎల్ఈడీ టీవీ పాఠశాలకు బహూకరించారు. ఎస్ఆర్ఐ రాపోలు వెంకటేశ్వర్లు రూ.40 వేలతో విద్యార్థులకు బూట్లు, టై, బెల్టులను అందజేశారు. జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్ గుర్రం లక్ష్మీనర్సింహారెడ్డి రూ.15 వేల విలువ గల భోజనం ప్లేట్లను, పోచం మధు రూ.20 వేల విలువ గల బూట్లు, కౌన్సిలర్ కారుపోతుల శిరీష 4 కూల్ వాటర్ క్యాన్లను బహూకరించారు. రవీందర్ రెడ్డికి 2022లో జిల్లా ఉత్తమ అవార్డును పొందారు.

మహిళలు ఆర్థిక పరిపుష్టి సాధించాలి


మాట్లాడుతున్న సురేశ్

భూదాన్‌పోచంపల్లి: మహిళలు స్వయం ఉపాధి రంగాల్లో రాణించి ఆర్థిక పరిపుష్టి సాధించాలని అడిషనల్ డీఆర్‌డీఓ సురేశ్ అన్నారు. భూదాన్‌పోచంపల్లి మండలంలోని దంతూర్ గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకంలో వంద రోజుల పనిదినాలు పూర్తి చేసుకున్న కుటుంబాల్లో అర్హత కలిగిన మహిళలకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, ఎస్‌బీఐ ఆధ్వర్యంలో బుధవారం పాడి-పశుపోషణపై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రజల జీవనోపాధి మెరుగుపరిచేందుకే అనేక పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ డైరెక్టర్ రఘుపతి మాట్లాడుతూ.. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు స్వయం ఉపాధి యూనిట్ల స్థాపనకు ఎస్‌బీఐ, స్త్రీనిధి ద్వారా రుణాలను అందజేస్తామని తెలిపారు. అనంతరం వారికి యూనిఫాం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రాపర్తి భాస్కర్, పశువైద్యాధికారి చంద్రారెడ్డి, జాబ్స్ ఏపీఎం రాజు, ఈజీఎస్ ఏపీఓ కృష్ణమూర్తి, ఏపీఓ నీరజ, కోఆర్డినేటర్ వాల్యానాయక్, పంచాయతీ కార్యదర్శి మాధురి, జమ్ము శ్రీశైలం, పద్మ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే ప్రజాపాలన సాధ్యం : ఎమ్మెల్యే


పార్టీలో చేరినవారికి కండువా కప్పుతున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : కాంగ్రెస్‌తోనే ప్రజాపాలన సాధ్యమని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని శివారెడ్డిగూడెం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ రైతువిభాగం మండల అధ్యక్షుడు వారాల రాంచంద్రారెడ్డి, కోశాధికారి ఎర్రవోల సత్యనారాయణ, బొక్క మల్లారెడ్డి, వారాల యాదిరెడ్డి, వారాల జంగారెడ్డి, సత్తిరెడ్డి, వారాల వెంకట్‌రెడ్డితో పాటు 50 మంది బీఆర్‌ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పాక మల్లేశ్, డీసీసీ ఉపాధ్యక్షుడు సామ మధుసూదన్‌రెడ్డి, మల్రి నర్సింహ రెడ్డి, ఉప్పునూతుల వెంకటేశం, చిలుకల సంతోష్‌యాదవ్, రామకృష్ణారెడ్డి, మహేశ్, సరసాని వెంకట్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, లింగారెడ్డి పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ అందజేత

మండలంలోని జిబ్లక్‌పల్లి గ్రామానికి చెందిన మీసాల జంగమ్మకు మంజూరైన రూ.1.50లక్షల ఎల్‌ఓసీని బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పాల్గొన్నారు.

ఓబీసీ సెల్ రాష్ట్ర కన్వీనర్‌గా సాయిరాం

కాంగ్రెస్ ఓబీసీ సెల్ రాష్ట్ర కన్వీనర్‌గా మండలంలోని ఇంద్రియాల గ్రామానికి చెందిన ఉడుతల సాయిరాం నియమిస్తూ బుధవారం ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి నియామకపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో మల్లేశ్‌యాదవ్, సామ మధుసూదన్‌రెడ్డి, కాసుల అంజయ్య, వెంకటేశ్, చిలుకల సంతోష్, సుర్వి వెంకటేశ్ పాల్గొన్నారు.

ఆహార అలవాట్లపై అవగాహన కల్పించాలి


నందనంలోని అంగన్‌వాడీ సెంటర్‌ను తనిఖీ చేస్తున్న కృష్ణవేణి

భువనగిరి రూరల్: పోషణ మాసోత్సవాల్లో భాగంగా ప్రజలకు ఆహార అలవాట్లపై అవగాహన కల్పించాలని జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి అన్నారు. భువనగిరి మండలంలోని నందనం సెక్టార్‌లోగల నందనం-1, నందనం-2, అనాజిపురం-1, అనాజిపురం-2 అంగన్‌వాడీ కేంద్రాలను బుధవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రానికి సప్లయ్ చేసిన ఆహార పదార్థాలు చెక్ చేసుకున్న తర్వాత బయోమెట్రిక్ చేసి సప్లయర్ నుంచి తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు రచ్చ కృష్ణవేణి, బొడిగె పుష్ప, కొండాపురం గీత, శ్రీరాం జానకి, కుంచం సువర్ణ పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

వలిగొండ : పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని వైద్యాధికారి జ్యోతి అన్నారు. బుధవారం మండలంలోని నాగారం అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన పోషణ్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సుకన్య రెడ్డి, పారిజాత, శిరీష పాల్గొన్నారు.

రైల్వే అండర్‌పాస్ నిర్మాణ పనుల పరిశీలన

ఆలేరురూరల్ : మండల కేంద్రంలో జరుగుతున్న రైల్వే అండర్‌పాస్ నిర్మాణ పనులను బుధవారం పలువురు నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా అఖిలపక్ష కమిటీ కన్వీనర్ పసుపునూరి వీరేశం మాట్లాడుతూ రైల్వే అండర్‌పాస్ పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందన్నారు. కార్యక్రమంలో చెక్క వెంకటేష్, మొరిగాడి శేఖర్, బాంబే రవి, ఎండి సలీం, నంద గంగేష్, బందెల సుభాష్, వి.నరేందర్.కళ్లెపు అడివయ్య, వంగ రవి పాల్గొన్నారు.

వివాదాస్పదంగా కమ్యూనిటీ భవనం రంగులు


రాంలింగంపల్లి కమ్యూనిటీ భవనానికి వేసిన మూడు రంగులు

భూదాన్‌పోచంపల్లి: మండలంలోని రాంలింగంపల్లిలోని కమ్యూనిటీ భవనానికి స్థానిక కాంగ్రెస్ నాయకులు మూడు రంగులు వేయడం వివాదాస్పదంగా మారింది. 2003లో గుత్తా సుఖేందర్‌రెడ్డి ఎంపీ నిధులతో కమ్యూనిటీ భవనాన్ని నిర్మించారు. అందులో చాలా కాలంగా వాటర్ ప్లాంట్ నిర్వహిస్తున్నారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు గత నాలుగు రోజుల క్రితం భవనానికి మూడు రంగులు వేశారు. ప్రభుత్వ భవనానికి కాంగ్రెస్ పార్టీ చెందిన రంగులు ఎలా వేస్తారని, గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు అభ్యంతరం తెలిపారు. ఈమేరకు బుధవారం ఎంపీడీఓకు ఫిర్యాదు చేశారు.

సమస్యలపై ఉద్యమించాలి

చౌటుప్పల్ : షెడ్యూల్డ్ కులాల సమస్యలపై ఉద్యమించాలని బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు ఉబ్బు భిక్షపతిని బీజేపీ ఎస్సీమోర్చా రాష్ట్ర కమిటీ సభ్యుడిగా నియమిస్తూ బుధవారం నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

జిట్టా బాలకృష్ణా రెడ్డి కోలుకోవాలని పాదయాత్ర

భూదాన్‌పోచంపల్లి : బీఆర్ఎస్ నేత జిట్టా బాలకృష్ణా రెడ్డి త్వరగా కోలుకోవాలని పాదయాత్ర కోరుతూ బుధవారం బీఆర్ఎస్, బీజేపీ నాయకులు, జిట్టా అభిమానుల ఆధ్వర్యంలో పోచంపల్లి మార్కండేశ్వరస్వామి దేవాలయం నుంచి బీబీనగర్ మండలం పడమటి శ్రీ లింగబసవేశ్వరస్వామి దేవాలయం వరకు పాదయాత్రను నిర్వహించారు. ముందుగా దేవాలయంలో జిట్టా ఆరోగ్యం త్వరగా బాగుపడాలని కోరుతూ ప్రత్యేక పూజలు, అర్చనలు చేయించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేశం, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ బాత్క లింగస్వామి లక్ష్మీనారాయణ, కొమ్ము భానుచందర్, మైసగోని వెంకటేశ్, ముద్దం సత్యం, గుర్రం సత్యపాల్‌రెడ్డి, బాలెం రామకృష్ణ, రామిడి నరేందర్‌రెడ్డి, ముసునూరి యాదగిరి, యాదిరెడ్డి, చిక్క కృష్ణ, మేకల చొక్కారెడ్డి, సోముల మాధవరెడ్డి, కర్నాటి అంజమ్మ, చిల్వేరు బాలనర్సింహ, వెంకటేశ్ పాల్గొన్నారు.

జీవితంపై విరక్తితో యువకుడి ఆత్మహత్య

రామన్నపేట: డయాబెటిస్‌తో బాధపడుతున్న యువకుడు జీవితంపై విరక్తి చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన రామన్నపేట మండలం కొమ్మాయిగూడెం గ్రామ శివారులో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామానికి చెందిన మంత్రి శ్రవణ్‌కుమార్(28) గత మూడేళ్లుగా డయాబెటిస్‌తో బాధపడుతున్నాడు. పలు ఆస్పత్రుల్లో చికిత్స పొందినప్పటికీ డయాబెటిస్ తగ్గకపోవడంతో జీవితంపై విరక్తిచెంది మంగళవారం సాయంత్రం రామన్నపేట మండలం కొమ్మాయిగూడెం గ్రామ శివారులోని డంపింగ్ యార్డ్ సమీపంలో పురుగుల మందును తాగాడు. అనంతరం కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి తాను పురుగుల మందు తాగానని సమాచారం ఇచ్చాడు. కుటుంబ సభ్యులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని అతడిని రామన్నపేట ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లారు. మెరుగైన వైద్యం కోసం నార్కట్‌పల్లిలోని కామినేని ఆస్పత్రికి తరలించగా.. అప్పటికే శ్రవణ్‌కుమార్ మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడి సోదరుడు మంత్రి ప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎఎస్ఐ ఎం. సురేందర్ తెలిపారు.

రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన పూర్తిచేయాలి

- ఎమ్మెల్యే మందుల సామేల్


రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలో రూ.4 కోట్ల వ్యయంతో చేపట్టిన రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. బుధవారం మోత్కూరు మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ గుర్రం కవిత అధ్యక్షతన నిర్వహించిన మున్సిపల్ సాధారణ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం మున్సిపల్ పరిధిలో టీయూఎఫ్ఐడీసీ ద్వారా మంజూరైన రూ.5.6 కోట్ల నిధులతో చేపట్టిన సీసీ రోడ్లు, మురుగు కాల్వల పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్, వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, పబ్లిక్ హెల్త్ ఈఈ సత్యనారాయణ, డీఈ మనోహర, వార్డు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

యువత రక్తదానం చేయాలి

యువత రక్తదానం చేయాలని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం మోత్కూరు టీఎస్‌యూటీఎఫ్ మండల శాఖ, రెడ్‌క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఎస్‌యూటీఎఫ్ యూనియన్ ఆధ్వర్యంలో రక్త దాన శిబిరాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. తుంగతుర్తి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసే బాధ్యత తనదేనన్నారు. రూ.2 వేల కోట్లతో తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయించేందుకు కృషి చేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మిర్యాల దామోదర్, ప్రధాన కార్యదర్శి మెతుకు సైదులు, జిల్లా ఉపాధ్యక్షులు ఎ.వెంకటాచారి, రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ గుర్రం లక్ష్మీనర్సింహారెడ్డి, యూటీఎఫ్ నాయకులు టి.ఉప్పలయ్య, కరుణాకర్, దర్శనం వెంకన్న, నరేష్, సత్తయ్య, సుబ్రహ్మణ్యంశర్మ, భాస్కరాచారి, డి.శ్రీనివాస్, ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఎన్.చారి, మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు ఓ.సత్యనాథ్, మంగేష్, ముప్ప వెంకట్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బి.వెంకటయ్య, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వంగాల సత్యనారాయణ, గుండగోని రామచంద్రు, సింగిల్‌విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, ఎస్ఐ దొమ్మినేని నాగరాజు, జొన్నల అనిల్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని గాంధీనగర్ కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ పలువురు కాంగ్రెస్ నాయకులు బుధవారం ఎమ్మెల్యే మందుల వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మందుల సురేష్, మెంట నర్సింహ, కూరెళ్ల అంజయ్య, సుంకిశాల నవీన్ పాల్గొన్నారు. మున్సిపల్ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆస్పత్రి ఏర్పాటు చేయాలని కోరుతూ బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ బుధవారం ఎమ్మెల్యే మందుల సామేల్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బీసీ సంఘం నాయకులు కస్తూరి వీరస్వామి, ఎన్.రమేష్, కూరెళ్ల అంజయ్య, వై.కృష్ణ, సోమన్న తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలి


ధర్నా చేస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

భువనగిరి : రాష్ట్రంలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ అన్నారు. ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించాలని డిమాండ్ చేస్తూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఇన్‌చార్జ్ డీఎంహెచ్‌ఓ డాక్టర్ యశోదకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బోల్లు యాదగిరి, సైదులు, రాములమ్మ, అంజయ్య, ఎల్లయ్య, యాదగిరి, భిక్షపతి, కిషన్, సాలయ్య, బాలరాజు ముత్తయ్య, శ్రీనివాస పాల్గొన్నారు.

భువనగిరిటౌన్: రాష్ట్రంలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ డిమాండ్ చేశారు. బుధవారం భువనగిరిలోని డీవైఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షుడు కవిడె సురేష్ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందుబాటులో లేవన్నారు. మెడికల్ క్యాంపులు, అవగాహన సదస్సులు నిర్వహించాలని, సరిపడా వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, ఉప్పలపల్లి బాలకృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు ఎండీ సలీం, శ్రవణ్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

భువనగిరిటౌన్: గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు వెంటనే పూర్తి చేయాలని జెడ్పీ సీఈఓ శోభారాణి అన్నారు. బుధవారం భువనగిరిలోని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధి పనులు, మండల పరిషత్ ప్రత్యేకాధికారుల విధి విధానాలు, 15వ ఆర్థిక సంఘం నిధుల పర్యవేక్షణపై సమీక్ష నిర్వహించారు. సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, మండల ప్రత్యేకాధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పర్యవేక్షకులు పాల్గొన్నారు.

ట్రిపుల్‌ఆర్ బాధితులను ఆదుకోవాలని వినతి


ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ట్రిపుల్‌ఆర్ బాధితులు

చౌటుప్పల్ : రీజినల్ రింగ్ రోడ్ బాధితులను అన్నివిధాలుగా ఆదుకోవాలని కోరుతూ పలువురు ట్రిపుల్‌ఆర్ బాధితులు బుధవారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని మునుగోడు క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, బూరుగు కృష్ణారెడ్డి, బండారు నర్సింహ, చెన్నబోయిన వెంకటేశం, కొండె శ్రీశైలం, ఉష్కాగుల రమేష్, మునుకుంట్ల సత్యనారాయణ, చింతల ప్రభాకర్‌రెడ్డి, వేణు, రంగయ్య, జంగయ్య, అంజయ్య , యాదయ్య, బసవయ్య, శ్రీకాంత్, సత్యనారాయణ, చిరంజీవి, పార్వతమ్మ, లక్ష్మమ్మ, చంద్రమ్మ, కళమ్మ, బుచ్చమ్మ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

బాధ్యతల స్వీకరణ

వలిగొండ : వలిగొండ ఎస్ఐగా యుగేంధర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎస్ఐగా విధులు నిర్వహించిన మహేందర్ లాల్ ఎల్బీనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా ఎస్ఐ యుగేంధర్ మాట్లాడుతూ గణేష్ మండపాల నిర్వాహకులు అనుమతులు తీసుకోవాలన్నారు.

ధర్నాను జయప్రదం చేయాలి

బొమ్మలరామారం : ఈ నెల 6న నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి అన్నెమైన వెంకటేష్ అన్నారు. మండలంలోని మైలారం గ్రామంలో బుధవారం నిర్వహించిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు.కార్యక్రమంలో నాగమణి, భారతమ్మ, మీనయ్య, మల్లేష్, మౌనిక, లక్ష్మి పాల్గొన్నారు.

టై, బెల్టులు పంపిణీ

గుండాల : మండలంలోని సీతారాంపురం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా విద్యార్థులకు బుధవారం ఆ పాఠశాల పూర్వ విద్యార్థి, ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఎండీ నిజామ్ టై, బెల్టులు, బ్యాడ్జీలు చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు పద్మజ, ఉపాధ్యాయులు ఐతరాజు గిరివర్ధన్, వెంకట్‌రామ్‌రెడ్డి, హేమలత, సుధారాణి, లావణ్య, గొడుగు బాలరాజు, ఖాసీరామ్ పాల్గొన్నారు.

నోట్‌బుక్స్ అందజేత

చౌటుప్పల్ రూరల్: మండలంలోని నేలపట్ల, కుంట్లగూడెం గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బుధవారం దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో నోట్ బుక్స్, బ్యాగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు బ్రాహ్మణి, కిరణ్, విద్యాకమిటీ చైర్మన్ జయమ్మ, ప్రధానోపాధ్యాయులు అనిత, వెంకట్‌రెడ్డి, దివిస్ ప్రతినిధులు సాయికృష్ణ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

తండు కృష్ణకు సన్మానం

రామన్నపేట : రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన రామన్నపేట ప్రభుత్వ డిగ్రీకళాశాల తెలుగు అధ్యాపకుడు డాక్టర్ కృష్ణకౌండిన్యను బుధవారం కళాశాల అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాహత్‌ఖానం, అధ్యాపకులు డాక్టర్ పి.వెంకటేశ్వర్‌రావు, లక్ష్మీనీలిమ, అనిత, జి.సునీత, రత్నమంజుల, ఎం.రవీందర్, ఆర్.శ్రీనివాస్, అమరేందర్, ప్రశాంత్, కరుణాకర్, శ్రీదేవి పాల్గొన్నారు.

ఎస్ఎస్ఆర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే

భువనగిరి : పట్టణంలోని శ్రీ సాయిరాఘవేంద్ర ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు బుధవారం ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ మల్లేశం, ప్రిన్సిపల్ ఎస్ వెంకటరాజు, వైస్ ప్రిన్సిపల్ గోద సంపత్‌కుమార్, అధ్యాపకులు వెంకటేశం, మల్లేష్, గీత, సంతోష్, రవి, శ్రీహరి, పావని పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన బీఆర్ఎస్

చౌటుప్పల్ రూరల్: గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని చౌటుప్పల్ మాజీ జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి ఆరోపించారు. మండలంలోని కొయ్యలగూడెం, ఎల్లంబావి, ఎల్లగిరి, ధర్మాజీగూడెం గ్రామాల్లో బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ కన్వీనర్ పబ్బు రాజుగౌడ్, ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, సింగిల్‌విండో మాజీ చైర్మన్ వెల్గ రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎస్ఓటీ పోలీసుల దాడులు

మోత్కూరు: మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని సుందరయ్య కాలనీ, అంగడిబజార్, పాత బస్టాండ్ ఏరియాల్లో కొందరు పశువుల ఎముకల నుంచి తీసిన నూనెతో మిక్చర్, పాపడాలు తదితర తినుబండారాలు తయారుచేస్తున్నట్లు సమాచారం అందడంతో ఎస్ఓటీ పోలీసులు బుధవారం దాడులు నిర్వహించినట్లు తెలిసింది. సుందరయ్య కాలనీకి చెందిన ఓ వ్యక్తి తన ఇంట్లో పశువుల ఎముకలతో తీసిన నూనెతో తినుబండారాలు తయారుచేస్తున్నట్లు గుర్తించి అతడిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

చేనేత నాయకులపై నమోదైన కేసు కొట్టివేత

భూదాన్‌పోచంపల్లి: అధికారిని నిర్బంధించారని పోచంపల్లి చెందిన ముగ్గురు చేనేత కార్మికులపై నమోదైన కేసు బుధవారం చౌటుప్పల్ కోర్టు కొట్టివేసింది. నూలు సబ్సిడీ రావడంలేదని 2019లో పోచంపల్లి కార్మిక సంఘం ఎదుట చేనేత కార్మికులు ధర్నా చేయగా, అప్పటి పరిశీలన అధికారి మోహన్ రెడ్డిని సంఘంలో వేసి నిర్బంధించారని ఫిర్యాదు చేశారు. ఈమేరకు పోచంపల్లికి చెందిన చేనేత నాయకులు చింతకింది రమేష్, మంగళపల్లి రమేష్, కర్నాటి పురుషోత్తంపై 343, 353 సెక్షన్ల కింద పోలీసులు కేసులు నమోదు చేశారు. బుధవారం చౌటుప్పల్ కోర్టులో కేసు ఫైనల్ హియరింగ్ రాగా, చేనేత నాయకుల తరపున ప్రభుత్వ న్యాయవాది మక్తాల నర్సింహ తమ వాదనలను వినిపించారు. ఇరువురి వాదనలు విన్న జడ్జి చేనేత నాయకులపై పెట్టిన కేసులను కొట్టివేస్తూ తీర్పునిచ్చారు.